ప్రత్యేక పూజలు.. కుంకుమార్చనలు

దుర్గాదేవి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన చేస్తున్న భక్తులు

శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్

సలీంనగర్ గణపతి దేవాలయ ప్రాంగణంలోని లక్ష్మీమాత ఆలయంలో.. ఆలయకమిటీ ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి, లక్ష్మి దంపతులు, తదితరులు

మన్సూరాబాద్, ఆగస్టు 30: శ్రావణ మాసం చివరి శుక్రవారంను పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయం, మన్సూరాబాద్ డివిజన్ పరిధి సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని స్వయంభూ పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లను మాంగల్య గౌరి రూపంలో అలంకరించారు. అదేవిధంగా ఆలయాల ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్ ఎన్‌క్లేవ్ పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, శ్రీ దుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్, కమిటీ సభ్యులు యాదగిరి, హన్మంతరావు, రవి, మురళి, రమణమూర్తి, కృష్ణమూర్తి, రమేశ్, అజయ్, అశోక్, సత్తిరెడ్డి, అర్చకులు బాలమురళీ శర్మ పాల్గొన్నారు.

అమ్మవారికి హారతి ఇస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు

అష్టలక్ష్మి దేవాలయంలో..

ఆర్కేపురం, ఆగస్టు 30: ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో నాలుగో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి తామర పుష్పాలతో అర్చన, సాయంత్రం అష్టలక్ష్మి వ్రతాలు కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

లలితా సహస్రనామ స్తోత్ర హోమం..

మలక్‌పేట, ఆగస్టు 30: శ్రావణమాస ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకొని సలీంనగర్ గణపతి దేవాలయ ప్రాంగణంలోని లక్ష్మీమాత ఆలయంలో లలితా సహస్రనామ స్తోత్ర హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన, సువర్ణ పుష్పాలంకరణ, లక్ష పుష్పార్చన లలితా సహస్రనామ పారాయణం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన, పారాయణం కార్యక్రమానికి మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు టి.రమేశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి, లక్ష్మి దంపతులు, కళావతి, వసంత, పద్మ, వనజ, రజనీ, పద్మజ, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

సైదాబాద్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సైదాబాద్, ఆగస్టు 30: సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి అదేశించారు. శుక్రవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని స్టార్ షెల్టర్ తదితర ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, విద్యుత్, శానిటేషన్, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాల మూలంగా దోమలు పెరిగిపోవటంతో చాల మందికి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని.. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా శానిటేషన్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్టార్ షెల్టర్ ఆపార్టుమెంట్‌లోకి తరుచూ వరదనీరు వస్తుందని, వరదనీటి నివారణ కోసం శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వరదనీటి మూలంగా విద్యుత్ ప్యానల్ బోర్డు, డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ సమస్యలను పరిష్కరించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి, శానిటేషన్ విభాగాలకు చెందిన అధికారులు, కొత్తకాపు రవీందర్ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు ఆర్డీవో సూరజ్‌కుమార్ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనను సన్మానిస్తున్న నేదునూరు మాజీ ఉప సర్పంచ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ ఎండీ అష్జల్, తదితరులు. – కందుకూరు

2న ఇంజినీరింగ్ స్పాట్ అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 30: ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు వచ్చే నెల 2వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బయోమెడికల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్ విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. కళాశాలలోని అసెంబ్లీ హాల్‌లో ఉదయం 11 నుంచి ఒంటి గంట వరకు స్పాట్ అడ్మిషన్స్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఒంటి గంట తరువాత వచ్చిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. విద్యార్థి ఒరిజినల్ టీసీ తీసుకొని వస్తేనే అడ్మిషన్‌కు అనుమతిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఇతర ఇంజినీరింగ్ కళాశాలలో సీట్లు తీసుకోని వారు మాత్రమే దీనికి అర్హులని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు అర్హులు కాదని పేర్కొన్నారు. ఈ కోటా కింద చేరే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదని, హాస్టల్ సదుపాయం సైతం కల్పించబోమని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో సహా హాజరుకావాలని సూచించారు.

బీఫార్మసీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 30: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఫార్మసీ పరీక్ష ఫీజు స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును సెప్టెంబర్ 10వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పీజీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 30: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువును మరోసారి పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎంకామ్ (ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎమ్మెస్సీ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ అన్ని కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫీజును రూ.300 అపరాధ రుసుముతో సెప్టెంబర్ 2లోగా చెల్లించవచ్చని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎల్బీనగర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కె.వినోద్‌కుమార్

మన్సూరాబాద్, ఆగస్టు 30: ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓగా కె.వినోద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. 2009వ బ్యాచ్‌కు చెందిన కె.వినోద్‌కుమార్ నగరంలోని సైదాబాద్, టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్‌లో కొనసాగుతున్న వినోద్‌కుమార్‌కు 2017వ సంవత్సరంలో సీఐగా ప్రమోషన్ పొందారు. ఆయన టాస్క్‌ఫోర్స్, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో హైదరాబాద్ కమాండ్ కంట్రోల్‌కు బదిలీపై వెళ్లాడు. అక్కడి నుంచి ఎల్బీనగర్ సీఐగా బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతనిస్తామని.. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిని ఉపేక్షించేది ఉండదని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామన్నారు. వినాయక మండపాలను నెలకొల్పే వారు విధిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు.

ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం

చైతన్యపురి సాయినగర్‌లో శ్రీ ఆంజనేయ సహిత శివాలయం ముఖ ద్వారాన్ని ప్రారంభించిన చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా, దేవాలయ కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి సిద్ధేశ్వర్ తదితరులు

ఎల్బీనగర్, ఆగస్టు 30: సాయినగర్‌లోని శ్రీ ఆంజనేయ సహిత శివాలయం అభివృద్ధికి సహకారం అందిస్తామని, దేవాలయ ముఖ ద్వారం నిర్మాణం చేయడం గొప్ప విషయమని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా అన్నారు. శుక్రవారం ఉదయం చైతన్యపురి డివిజన్ సాయినగర్ కాలనీలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి పక్కన నిర్మించిన ఆర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ ముఖద్వారం ఏర్పాటు బృహత్తర కార్యక్రమమని అన్నారు. ఆలయ అభివృద్ధి ఇలాగే కొనసాగాలని, భక్తులకు అంతా మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి సిద్ధేశ్వర్, కోశాధికారి అంజయ్య, రాంగోపాల్, వినోద్ యాదవ్, రుద్రారపు శంకర్, భాగ్యశ్రీ, రామ్మోహన్, రవీందర్‌రెడ్డి, వేణుచారి, రమణ, శ్రీను, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణనాథుని శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన మున్సిపల్ శాఖ సెక్రటరీ దానకిశోర్

పారిశుధ్యం లోపిస్తే చర్యలు

- మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్
- బాలాపూర్ గణనాథుని నిమజ్జన ఊరేగింపు మార్గం పరిశీలన
- రోడ్లకు మరమ్మతులు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

బడంగ్‌పేట, ఆగస్టు 30: పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం బాలాపూర్ గణనాథుని ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు. ఊరేగింపు మార్గంలో రోడ్డు, వీధి దీపాలు, శానిటేషన్ పూర్తి చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవాలు ముగిసే వారకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలాపూర్ గణనాథుని ఊరేగింపులో ఆటంకాలు కలుగకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని.. పారిశుధ్యం లోపించకుండా చూసుకోవాలని సూచించారు. వీధి దీపాలు, రోడ్లకు మరమ్మతులు చేయాలని.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వెంకన్న, సురేందర్ రెడ్డి, జల్‌పల్లి కమిషనర్ వాణి రెడ్డి, బడంగ్‌పేట కమిషనర్ రఘుకుమార్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, ఆగస్టు 30: 11కేవీ ఫీడర్ల పరిధిలోని విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డీఈ కేకే రామకృష్ణ తెలిపారు.

ఉదయం 10 నుంచి 11:30 వరకు..

ముఖ్యంగా శారదానగర్ ఫీడర్ పరిధిలోని పోచమ్మబాగ్, చౌడీ, బాపునగర్, శివాలయం, శారదానగర్, కొదండరామ్‌నగర్, రెడ్డి బ్రదర్స్ పరిసర ప్రాంతాలు. గణేశ్ హాస్పిటల్ ఫీడర్ పరిధిలోని రాజధాని థియేటర్, దుర్గానగర్, వికాస్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టాండ్, మోడల్ బ్యాంక్ గల్లీ పరిసర ప్రాంతాలు. న్యూ మారుతినగర్ ఫీడర్ పరిధిలోని న్యూ మారుతినగర్, లక్ష్మీనగర్ పరిసర ప్రాంతాలు. బీరప్ప దేవాలయం ఫీడర్ పరిధిలోని సాయిమాధవ ఎన్‌క్లేవ్, రాజశ్రీ ఎన్‌క్లేవ్, రాజశ్రీవెంచర్, సాయిసూర్యనగర్, మైత్రీకన్నయ్య, మైత్రీమధుర, మైత్రీ విహార్, లక్ష్మీప్రియ కాలనీ, దుర్గానగర్, గరుడనగర్, సత్యనారాయణ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, అల్లూరి కాలనీ, తిరుమల హౌసింగ్ కాలనీ, యశోద ఎన్‌క్లేవ్, వసుంధర ఎన్‌క్లేవ్ పరిసర ప్రాంతాలు.

ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు..

కోహెడ ఫీడర్ పరిధిలోని సాయినగర్ కాలనీ, బ్యాంక్ కాలనీ, బాలాజీరోడ్డు, సుధాశివ ఎవేన్స్, లక్ష్మీకుటీర్, యాదగిరినగర్, మున్సిపల్ కార్యాలయం, శిల్పి కాలనీ పరిసర ప్రాంతాలు.

ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు..

చాణిక్యపురి ఫీడర్ పరిధిలోని పద్మావతి కాలనీ, ఆనంది ఎన్‌క్లేవ్, శ్రావణశ్రీ ఎన్‌క్లేవ్, కుషినగర్, విజయ గార్డెన్, శ్రీనివాస కాలనీ, అజయ్‌నగర్, శివానినగర్, నువ్వులబండ, ఆయోధ్యనగర్ పరిసర ప్రాంతాలు.

ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు..

గణేశ్‌నగర్ ఫీడర్ పరిధిలోని శివశంకర్ కాలనీ, రవిశంకర్ కాలనీ, గణేశ్‌నగర్, ప్రజయ్ గుల్‌మార్, శ్రీపాదనగర్, ఇష్టకామేశ్వరి దేవాలయం పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు..

శివపురి కాలనీ ఫీడర్ పరిధిలోని శివపురి కాలనీ, సౌభాగ్యనగర్, గౌతమినగర్ పరిసర ప్రాంతాలు. తట్టిఅన్నారం ఫీడర్ పరిధిలోని తట్టిఅన్నారం, మారుతినగర్, జివిఆర్ కాలనీ, మర్రిపల్లి, ఆర్కేనగర్, వనస్థలిహిల్స్, కుత్బుల్లాపూర్, తిమ్మాయిగూడ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు.

మహిళా సంఘాల పనితీరు భేష్

మహిళా సంఘాలతో ఎన్ఐఆర్‌డీ బృందం సభ్యులు

మహేశ్వరం, ఆగస్టు 30: మహిళా సంఘాల పనితీరు చాలా బాగుందని ఎన్ఐఆర్‌డీ బృందం సంతోషం వ్యక్తం చేశారు. మహేశ్వరం మండలంలోని మొహబాద్‌నగర్ గ్రామ సంఘాన్ని శనివారం ఎన్ఐఆర్‌డీ బృందం సభ్యులు సందర్శించారు. మహిళా స్వయం సహాయ సంఘాల పనితీరు. పుస్తక నిర్వహణ, సంఘాలు ఎలా బలోపేతం అయ్యాయని, మహిళలు ఆర్థికంగా బలపడటానికి ఎటువంటి కార్యక్రమాలు తీసుకున్నారని తెలుసుకున్నారు. బ్యాంక్‌ల ద్వారా లోన్లు తీసుకొని ఎలా జీవనోపాధి పొందుతున్నారని తెలుసుకున్నారు. గ్రామ సంఘాల నుంచి మండల సమాఖ్య సంఘాల నిర్వహణపై ఆరా తీశారు. సంఘ కార్యకలాపాలు చాలా బాగున్నాయనిన కితాబ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ, ఏపీఎం సత్యనారాయణ, ఎన్ఐఆర్‌డీ మేనేజర్ శ్రీనివాస్‌లు, అధికారులు తదితరులు ఉన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేడు కబడ్డీ పోటీలు

ఎల్బీనగర్, ఆగస్టు 30: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఉప్పల్ మండల జోనల్ స్థాయి అండర్ 14, అండర్ 17 బాల, బాలికల కబడ్డీ పోటీలను నాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 31వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు నాగోలు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మీదేవి, ఫిజికల్ డైరెక్టర్ శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో డీఈఓ విజయకుమారి, హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఉప్పల్ ఎంఈఓ రామారావు, నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం (నోసా) అధ్యక్ష, కార్యదర్శులు కందికంటి కన్నా గౌడ్, మేకల సత్యనారాయణ, పాఠశాల డోనర్స్ కమిటీ సభ్యులు జిల్కపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కిష్టయ్య, ఉప్పల్ జోనల్ ఇన్‌చార్జి పద్మావతి, నాగోలు కాలేజీ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ ఆజాద్, నాయకులు అనంతుల రాజారెడ్డి, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లత, నాగోలు సంక్షేమ సంఘం అధ్యక్షుడు బద్దం ధనుంజయ్ గౌడ్, ఎస్ఎంసీ కమిటీ మాజీ చైర్మన్ బద్దం శ్రీధర్ గౌడ్‌తో పాటు పలువురు పుర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఉదయం ప్రారంభమయ్యే ఈ పోటీలు సాయంత్రం వరకు సాగుతాయని అన్నారు. బాలుర, బాలికల విభాగంలో అండర్ 14 కబడ్డీ పోటీలకు రెండు కోర్టులు, అండర్ 17 బాలుర, బాలికల కబడ్డీ పోటీలకు రెండు కోర్టుల చొప్పున సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పోటీలను పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక కార్పొరేటర్, నోసా బృందం, పాఠశాల కమిటీ వారి సహకారంతో అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఉప్పల్ జోనల్ లెవల్ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవం కోసం రిహార్సల్స్ చేస్తున్న నాగోలు పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు

మౌలిక వసతులు కల్పించాలి

దర్గా ఖలీజ్‌ఖాన్‌లో కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ శశాంక

బండ్లగూడ, ఆగస్టు 30: విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా విద్యాధికారి సుసిందర్‌రావును కలెక్టర్ శశాంక ఆదేశించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన శుక్రవారం జిల్లా విద్యాధికారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను క్రీడలు, పాఠశాల అవరణం, మౌలిక వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలకు అవసరమైన సామగ్రితో పాటు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డీఈవో సుసిందర్‌రావు అదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed that my client **Mohammed Ishaq S/o Late Mohammed Chand,** have entered into an agreement of sale with Abdul Mujeeb Qureshi S/o. late Abdul Basith Qureshi & others for purchase of all that SOUTHERN PORTION of the Open land bearing Premises No. 16-7, in survey No.109/1, admeasuring 1815 Sq.yards or 1517.57 sq. metrs, situated at Chenchulam Tq, Near Malakpet, Azampura, Opp: Municipal Quarters, Adjacent to Railway Line of Ward No.16, Block No.7, Hyderabad bounded North by: Portion of Property of Masarath Begum Sahiba & 30' wide road South by : Land of survey No.109 Unit Nos. 2 & 14 of Dood Khana, East by : Railway Line, West by: Road and also paid total sale consideration. Hence, if any person(s) Including Government Departments of State of Telangana having any right, title, share, interest, claim or objection of whatsoever nature over the above property may contact the undersigned with all documentary evidence in support of their claim within Seven days from the date of notice, otherwise it will be presumed that there are no claims and my client shall proceed with execution of sale deed.

Sd/- **A.RAJU,** Advocate,
PLOT NO.23 RAJIV NAGAR NEAR BHUDEVINAGAR VENKATAPURAM, SECUNDERABAD 500 015
Mobile No. 9849340441